
Cover Page

DOI: http://ijmer.in.doi./2021/10.11.20.3

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:11(1), November: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 2nd November*
*Publication Date:10thDecember 2021*

# చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం

**సేకరణ: డా. ఎమ్. రమేశ్ బాబు**

అసోసియేట్ ప్రొఫెసర్ , తెలుగు,ప్రభుత్వ డిగ్రీ కళాశాల , కూకట్ పల్లి, హైదరాబాద్, తెలంగాణ

## 1. ఉపోద్ఘాతము

శ్రీకాంతామణి సుందరం నయ గుణం శ్రీమద్ కృపా వీక్షణం
కళ్యాణాద్భుత విగ్రహం సుజన దివ్యానుగ్రహా ధీమతం
సత్యకార మనల్ప మానుషజం కారుణ్య దివ్యాలయం
వందే వేంకట నాయకం సురవరం చెవెళ్ళ క్షేత్ర స్థితం

చెవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం హైదరాబాదు నగరానికి 50 కిలోమీటర్ల దూరంలో హైదరాబాద్ నుండి బీజాపూర్ వెళ్లే రాష్ట్ర రహదారి 163 పక్కనే, రంగారెడ్డి జిల్లా చేవెళ్ల గ్రామంలో ఉన్నది. హైదరాబాదు నుండి పరిగి, వికారాబాదు, తాండూరు, కర్నాటక లోని యాద్గిర్ వెళ్ళె బస్సులలో ఇక్కడికి చేరుకోవచ్చు. సొంత వాహనం లో ఐతే మహదీపట్నం, పాత అప్పా జంక్షన్, మొయినాబాద్ మీదుగా చేరుకోవచ్చు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం 500 సంవత్సరములకు పూర్వం నిర్మింపబడినది. ఈ దేవాలయం రంగారెడ్డి జిల్లాలోనే కాక సరిహద్దు జిల్లాలలో కూడా ఎంతో ప్రసిద్ధిగాంచినది. ఈ దేవాలయాన్ని స్థానిక భక్తులు రెండో తిరుపతిగా కూడా భావిస్తారు. ఇక్కడి శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారు రాష్ట్రంలోని పలు ప్రాంతాల భక్తులకు కొంగుబంగారమై వారి కోరికలను తీరుస్తున్నారు. స్వామివారి తో పాటుగా ప్రక్కనే ప్రాచీన శివాలయం కూడా ఈ ప్రాంగణం లో ఉన్నది. శివ, కేశవ క్షేత్రంగా చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం గుర్తింపు పొందింది.

## 2. స్థల మాహత్మ్యం

పూర్వం ఈ ప్రాంతం లో దట్టమైన అరణ్యం ఉండేదని ఇక్కడ మాండవ్య ఋషి తపస్సు చేశాడని ప్రతీతి. ఇక్కడి ఈ అరణ్యం లో పశువుల కాపరులు పశువులను మేపి పక్కనే ఉన్న కొలను లో నీటిని త్రాగేవారు. వారు త్రాగి పశువులకు కూడా త్రాగించేవారు. చేవెళ్ళ, వికారాబాదు, తాండూరు, షాబాదు ప్రాంతాల భూములు రాళ్ళ తో కూడుకొని ఉంటాయి. ఈ పశువుల కాపరులు కోలను ప్రక్కన ఉన్న చిన్న చిన్న రాళ్ళను పెట్టుకొని శ్రీ వేంకటేశ్వరునిగా భావించి ప్రతిరోజు పూజలు చేసేవారు. ఒకరోజు ఈ మార్గము గుండా ఒక వృద్ధ అంధుడు కాలినడకన తన సహాయకులతో తిరుపతికి వెల్తుండగా, ఈ పశువుల కాపరులు ఆపి " అయ్యా తమరు ఎక్కడికి వెల్తున్నారు" అని అడగగా ఆ వృద్ధుడు
" నేను ప్రతి సంవత్సరం కాలినడకన తిరుపతికి వెల్తాను, ఈ సంవత్సరము కుడా వెల్తున్నాను, కాని అనారోగ్యము, వృద్ధాప్యము బాధిస్తున్నాయి" అని చెప్పగా ఆ పశువుల కాపరులు "మీరు వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి అంత దూరం ఎందుకు వెల్తున్నారు, ఇక్కడే చెట్టు కింద ఉన్న మా వేంకటెశ్వర స్వామిని దర్శించుకుంటె మీ కోరికలన్ని తీరుతాయి, మీకు దృష్టి కూడా వస్తుంది" అని చేప్పగా వెంటనే ఆ వృద్ధుడు వారి వెంట వెళ్ళి శ్రీ స్వామి ని దర్శించుకొని " నాకు దృష్టిని ప్రసాదిస్తె ఇక్కడే నీకు గుడికట్టిస్తా" అని స్వామి వారికి మొక్కుకున్నాడు. శ్రీ స్వామి వారి దయవల్ల అతనికి దృష్టి వచ్చి రెండు కళ్ళు మంచిగా కనిపించడం తో అతను సంతోషించి వెంటనే అక్కడ ఒక చిన్న గుడి కట్టించాడు. కాలక్రమేణ అది విశాలముఖ మంటపము, మరియు శాలమంటపాలతో ఒక పెద్ద దేవాలయంగా మార్పులు చెందింది.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:11(1), November: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 2nd November*
*Publication Date:10th December 2021*

DOI: http://ijmer.in.doi./2021/10.11.20.3

### 3. విగ్రహ మాహత్యం

ఇక్కడ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి విగ్రహరూపంలో కాకుండా శిలారూపం లో వెలిసి ఉన్నారు. శ్రీ స్వామి వారి శిల కోనేరు లో దొరికిందని భక్తులు చెబుతారు. పూర్వం ఈ కోనేరు పరిసర ప్రాంత పొలాల రైతులు ఈ శిలని పొలాలను దున్నేటప్పుడు నాగలి పై బరువుకు పెట్టుకునేవారట. ఐతే ఈ శిలను సాయంత్రం పొలాలలో ఎక్కడ పెట్టినా ఉదయం చూసే సరికి ఆ కోనేరు లొ ఉండేదట. ఇది చూసి రైతులు ఎవరో ఇలా కావలని చెస్తున్నారని భావించి ఒకరోజు రైతులు కాపలాగా కూర్చోగా అర్ధరాత్రి ఆ శిల నుండి ఒక మెరుపులా వచ్చి మళ్ళీ కోనేరు లో ప్రత్యక్షమైనది. అది చూసి ఆ రైతులు స్పృహ తప్పి పడిపోయారట. అదే రోజు రాత్రి శ్రీ స్వామి వారు ఆ రైతులలో కొందరికి మరియు గ్రామస్తులలో కొందరికి కలలో కనిపించి " నేను కోనేరులో శిలా రూపం లో ఉన్నాను నన్ను పశువుల కాపరులు కట్టించిన ఆ గుడిలో ప్రతిష్ఠించండి" అని ఆదేశించారట. ఆ ఆదేశానుసారం రైతులు, గ్రామస్థులు మాఘ శుద్ధ పంచమి రోజు గ్రామ పురోహితులైన శ్రీ తిరుపతి భట్టు మరియు శ్రీ కోనేటి భట్టు గార్ల ఆధ్వర్యం లో శిలా రూపం లో ఉన్న స్వామి వారి ప్రతిష్ఠ జరిగినది. ఆ శిలా విగ్రహానికి అలంకారము చేసినట్లయితే శ్రీ వెంకటేశ్వర స్వామి రూపం లో కనిపిస్తుంది. నాటి నుండి నేటివరకు ఆ శిలారూపంలో ఉన్న స్వామివారికి ప్రతి రోజు నిరంతరాయంగా త్రికాల పూజాది కార్యక్రమాలు నిత్యం జరుగుతుంటాయి.

### 4. స్వామివారి పూజాధికాలు:

ఈ చేవెళ్ళ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర క్షేత్రం లో పూజాధికాలు, నిత్యనైమిత్తిక ఉత్సవాలు, భగవత్ కైంకర్యములు శ్రీ మధ్వపీఠ సాంప్రదాయం ప్రకారం జరుగుతాయి. ఉదయం అభిషేకం, మధ్యాహ్నం నైవేద్యం, సాయంత్రం ప్రదోష పూజలు జరుగుతుంటాయి. ఇక్కడ ఈ పూజాకార్యక్రమాలను చూడడానికి ఇద్దరు వంశపరంపర్య ధర్మకర్తలున్నారు. వారు ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి మారుతుంటారు.

దసరా నవరాత్రులు: దసరా నవరాత్రులలో శ్రీ స్వామి వారికి లక్ష తులసీ అర్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరుగుతాయి. ప్రతిరోజు రాత్రి వేళలో హంస, శేష, గజ, హనుమంత, గరుడ, అశ్వ వాహన సేవలు జరుగుతాయి. వీటుతోపాటుగా నవరాత్రులలో ప్రతిరోజు మధ్యాహ్నం, రాత్రివేళల్లో జరిగే సహస్ర దీపలంకరణ చూడడానికి కన్నుల పండుగగా ఉంటుంది. దసరా రోజు మధ్యాహ్నం చక్రతీర్థం, రాత్రి అశ్వవాహన సేవ జరుగుతుంది.

బ్రహ్మోత్సవాలు: శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం పుష్య బహుళ దశమి రోజున ప్రారంభమై పాల్గుణ శుద్ధ పంచమి వరకు ఒక మాసం పాటు జరుగుతాయి. ఈ రోజులలో పతిరోజు అభిషేకాలు, అర్చనలు, వాహన సేవలు జరుగుతాయి. పుష్య బహుళ అమావాస్య రోజు శ్రీ స్వామి వారికి రథోత్సవం మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగును.

రథసప్తమి: రథసప్తమి రోజున శ్రీస్వామి వారికి సప్త ( హంస, శేష, గజ, హనుమంత, గరుడ, రథ మరియు అశ్వ) వాహన సేవలు జరుగుతాయి.

శివరాత్రి ( జాతర ) ఉత్సవములు మరియు దోపోత్సవం : శ్రీ స్వామి వారి జాతర కార్యక్రమం శివరాత్రి రోజు పాటు ఘనంగా జరుగుతుంది. శివరాత్రి రోజు ఉదయం ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం, మధ్యాహ్నం శ్రీ స్వామి వారికి కళ్యాణోత్సవం , సాయత్రం స్వామివారి ఊరేగింపు జరుగుతాయి. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రభుత్వ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, గ్రామస్తులు పాల్గొంటారు. దెవాలయ ప్రాంగణమంతా విద్యుద్దీపలతో అలంకరిస్తారు. తరువాత రోజు అనగా అమావాస్య రోజు రాత్రి 10 గంటలకు దోపోత్సవం జరుగును. ఈ దోపోత్సవం కార్యక్రమం లో బాగంగా స్థానిక చెంచు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:11(1), November: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd November
Publication Date:10th December 2021
Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.11.20.3

వారు స్వామి వారి ఆభరణాలను తస్కరించుట దీని ముఖ్యోద్దేశం. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుండి వేలాది భక్తులు తరలివస్తారు. వాయిద్య కళాకారులు మరియు వివిధ రంగాలకు చెందిన కళాకారులు ఈ కార్యక్రమం లో పాల్గొని భక్తులకు కనువిందు చేస్తారు.

## 5. పుష్కరిణి మాహత్మ్యం:

ఇక్కడ శ్రీ స్వామి వారి పుష్కరిణి చాలా విశిష్ఠమైనది. ఈ పుష్కరిణిలో స్నానమాచరించినట్లయితే దీర్ఘకాలిక చర్మవ్యాధులు దూరమౌతాయి అని భక్తులు నమ్ముతారు. ఈ పుష్కరిణి నీటిని పంటపొలాలలో చల్లితే పంటల చీడ పీడలు నాశనమౌతాయని భక్తులు నమ్ముతారు. దసరా రోజు చుట్టుపక్కల గ్రామాలనుండి కొన్ని వేల సంఖ్యలో తమ తమ పశువులను పుష్కరిణి లో స్నానము చేయించుటకు రైతులు తీసుకొని వస్తారు.

ఇలా ఈ చేవెళ్ళ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం రాష్ట్రంలోని పలు ప్రాంతాల భక్తులకు కొంగుబంగారమై వారి వారి కోరికలను తీర్చే క్షేత్రంగా పేరుపొందింది.

## 6. ఆధారాలు:

1. దేవాలయ శిలాశాసనం.
2. దేవాలయ చరిత్ర ( దేవాదాయ, ధర్మదాయ శాఖ – తెలంగాణ వారు వేయించిన బోర్డు ).
3. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ దేవుని వామనాచార్యులు చెప్పిన వివరాలు.

**చిత్రాలు:**

